# మానవ జీవితం

రచన.
శ్రీ అడపా రామకృష్ణ.

క్రాళరాత్రి - కాటుకలాంటి కటిక చీకటి. ఆ చీకటితోడు భయంకరమైన ఉరుములు, మెరుపులు. ఒక ఉరుము, వెను వెంటనే ఒక మెరుపు అంతే......కెవ్వున కేక.........

మగత నిద్రలో ఉన్న రాగిణి ఉలికి పడి లేచింది. ప్రకృతి విలయ తాండవాన్ని చూచి ఆమె శరీరం కంపించింది. భయముతో వణికి పోయింది. ఆదేరోజు సరిగా ఆ రోజు కూడా ఈ రోజులాగే ప్రకృతి భీభత్సంగా కూడు కొని యున్నది.

ఆ రోజే తన 'రవి' తనను విడిచి శాశ్వతంగా దూరమై పోయాడు, రాగిణికి గత చరిత్రంతా కళ్ళముందు మెదిలి భాదగా కళ్ళు మూసుకుంది.

ఆ దినమే - రాగిణికి ఒళ్ళు తెలియనంత జ్వరం. రవి బడికి వెళ్ళలేదు. డాక్టరు దగ్గరకు పరుగెత్తాడు, డాక్టరు కసీసము అయిదు రూపాయ - లౌతుందని చెప్పాడు.

అయిదు రూపాయలు! అయిదు రూపాయలకు అధికారిణి అయితే ఆమెకింకేం కావాలి. కాని రవి అధైర్య పడలేదు. రాగిణి అప్పుడప్పుడు యిచ్చే డబ్బును ఆదాయం చేసి 8 రూపాయలు వరకూ కూడ బెట్టాడు. దానితో ఆ మందు కొన్నాడు. రాత్రింబవళ్ళు నిద్రాహారాలు మాని తల్లికి శుశ్రూష చేస్తూనే యున్నాడు. వారం రోజులకు జ్వరం తగ్గింది.

కాని రవికి నిద్రలేక పోవడం వలన అతనికి కూడా ఆ జ్వరం వదలలేదు, రాగిణి పూర్తిగా ఆరోగ్య వంతురాలైంది. కాని ఏం లాభం రవి? తన ప్రాణాన్ని నిలబెట్టిన రవిని ఇప్పుడు ఆమె రక్షించుకోలేక పోయింది! ప్రకృతి భీభత్సంగా వుంది. పెద్ద ఉరుము. వెను వెంటనే యొక మెరుపు ఒక్కసారిగా రవి కేక, అంతే రవి ప్రాణవాయువులు అవంత వాయువులలో కలసి పోయాయి, తల్లికోసం తన ప్రాణాన్ని కూడా బలి పెట్టాడు.

రవి పసిబాలుడు సాధించిన అపార విజయాన్ని ఆమె సాధించలేక పోయింది. ఆమె జీవన జ్యోతి ఆరిపోయింది.

రాగిణిస్మృతిలోకి వచ్చింది. మూసిన కళ్ళను తెరిచింది, అంతవరకూ ప్రళయాన్ని సూచించిన ప్రకృతి యిప్పుడు ప్రశాంతముగా ఉంది. హాయిగా ఆకాశంలో పిల్లగాలులు వీస్తున్నాయి. చంద్రుడు ప్రశాంతముగా హాయిగా ఆకాశంలో విహరిస్తూన్నాడు, అతనిలో తన రవి చిట్టిచేతులతో తనను పిలుస్తున్నట్లని పించింది.

రాగిణికి ఆమె కళ్ళనుండి రెండు వేడి కన్నీటి బిందువులు రాలాయి. ఎక్కడో ఒక తార తళుక్కుమని వెను వెంటనే రాలి పోయింది. మానవుని జీవితం కూడా యింతే!

***